# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ సోమవారం 26 అక్టోబర్ 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:04 సంచిక: 128

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

## రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి ఏటీఎం కార్డులా మారారు: కేటీఆర్





# సన్నబియ్యం సరఫరాలో అక్రమాలు..

## సీఐడీ అదుపులో రైస్ మిల్లుల యజమానులు

హైదరాబాద్: సీఎంఆర్ ధాన్యాన్ని పక్కదారి పట్టించి భారీగా అక్రమాలకు పాల్పడటంతో పాటు రైస్ మిల్లుల్లో భారీగా బియ్యం అక్రమ నిల్వలకు సంబంధించి రైస్ మిల్లర్లపై సీఐడీ పోలీసులు కొరడా ఝుళిపించారు. ములుగు జిల్లాకు చెందిన ఐదుగురు మిల్లర్లను అదుపులోకి తీసుకున్నారు. ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, బాదం, శ్రీమాత రైస్ మిల్స్ యజమాని బాదం ప్రవీణ్, లేపాక్షి రైస్‌మిల్ యజమాని మోహన్, సాయిరాం రైస్‌మిల్ యజమాని రఘోత్తమ్, వాసవి రైస్‌మిల్ యజమాని శ్రవణ్, ఎల్ఎస్ఆర్ రైస్‌మిల్ యజమాని హరినాథ్‌ను అదుపులోకి తీసుకొని వరంగల్‌లోని సీఐడీ కార్యాలయానికి తరలించారు. ప్రభుత్వానికి అందించాల్సిన సీఎంఆర్ ధాన్యాన్ని సొంతానికి వాడుకోవడంతో పాటు, బకాయిలు రూ.కోట్లలో పేరుకుపోవడంతో అక్రమాలకు పాల్పడిన మిల్లర్లకు గతంలోనే నోటీసులు జారీ చేశారు.ఎఫ్‌సీఐకి సన్న బియ్యం బదులు దొడ్డు బియ్యం సరఫరా చేసినట్లు ఆరోపణలు రావడంతో 2025-26 ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం కేటాయింపులపై సీఐడీ దర్యాప్తు చేపట్టింది. నిజామాబాద్, కరీంనగర్, ములుగు జిల్లాల్లో 16 రైస్ మిల్లుల యజమానులు 3,385.820 మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం సరఫరా సీఐడీ అదుపులో రైస్ మిల్లుల యజమానులుచేసినట్లు అధికారులు గుర్తించారు. బోనస్ రూపంలో ప్రభుత్వానికి సుమారు రూ.1.69 కోట్ల నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా. మరో 45,414.833 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లింగ్‌కు కేటాయించారు. ఈ కేటాయింపులపై బోనస్ పరంగా సుమారు రూ.242 కోట్ల మేర ప్రభుత్వంపై ఆర్థిక ప్రభావం ఉండే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో మిల్లర్ల పాత్రతో పాటు అధికారుల ప్రమేయం, కుట్ర కోణంపై సీఐడీ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు





# రైతులూ.. రెండో పంట వేయొద్దు

కొత్తగూడెం:విషం కక్కుతున్న ప్రతిపక్ష పార్టీలను సమర్థంగా తిప్పికొట్టే అస్త్రాలు ప్రభుత్వం వద్ద ఉన్నాయని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భారాస తన వైఖరి మార్చుకోవాలని సూచించారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం విద్యానగర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఎల్‌నినో సన్నద్ధత, ఓటు బచావ్.. దేశ్ బచావ్, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఏఐసీసీ, పీసీసీ నేతలు, కార్యకర్తలతో ఆదివారం రాత్రి సమావేశం నిర్వహించారు."ఎల్‌నినోను సమర్థంగా ఎదుర్కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధంగా ఉంది. నీటి కరవును అధిగమించి, పంటలు ఎండిపోకుండా ఉండేలా భరోసా కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రానున్న విపత్తు దృష్ట్యా రైతులు రెండో పంట వేయొద్దు.

రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల బోర్లలో ఇప్పటికే 15 లక్షల బోర్లు ఎండిపోయాయి. పంటలు వేసే సమయానికి బోర్లలో నీరుందని రైతులు పంటలు వేయొద్దు. కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాష్ట్రానికి నిధులు కేటాయించే విషయంలో కేంద్రం పెద్దన్న పాత్ర పోషించాలి.కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిపై త్వరలోనే అఖిలపక్షం సమావేశం నిర్వహించి కార్యాచరణ రూపొందిస్తాం. ఓట్ల తొలగింపు విషయంలో కేంద్ర ప్రభుత్వానికి తొత్తుగా మారిన సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను విధుల్లోంచి తొలగించాలి.

# టీజీ-ఐపాస్‌పై సైబర్ దాడి..

## నిలిచిపోయిన పారిశ్రామిక సేవలు

- తెలంగాణ కీలక పోర్టల్ టీజీ-ఐపాస్‌పై సైబర్ దాడి
- సర్వర్‌ను హ్యాక్ చేసి డేటాబేస్‌ను ఎన్‌క్రిప్ట్ చేసిన నేరగాళ్లురాన్‌సమ్‌వేర్ దాడిగా నిర్ధారణ.. కేసు నమోదు చేసిన సైబర్ బ్యూరో



GOVERNMENT OF TELANGANA
TG-iPASS
COMMISSIONER OF INDUSTRIES
INDUSTRIES & COMMERCE DEPARTMENT

2లో

# టీజీఎస్ఆర్టీసీ గుడ్ న్యూస్..

## రూ.600కే హైదరాబాద్‌లో వారమంతా బస్సు ప్రయాణం!

- హైదరాబాద్ ప్రయాణికుల కోసం టీజీఎస్ఆర్టీసీ కొత్త వీక్లీ పాస్
- రూ.600 చెల్లిస్తే వారం రోజుల పాటు అన్‌లిమిటెడ్ ప్రయాణం
- ఏసీ బస్సులతో సహా అన్ని సిటీ బస్సుల్లోనూ ఈ పాస్ చెల్లుబాటు
- ఎయిర్‌పోర్ట్ పుష్పక్ సర్వీసులకు మాత్రం మినహాయింపు
- అన్ని సిటీ బస్ పాస్ కౌంటర్లలో ఈ పాస్ అందుబాటులో!





2లో

# రాజకీయంగా అంతం చేసేందుకు కుట్రలు



కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌పై కేంద్ర మంత్రి కుమారస్వామి తీవ్ర ఆరోపణలు చేశారు. తమ (దేవేగౌడ) కుటుంబాన్ని రాజకీయంగా అంతం చేసేందుకు రూ.600 కోట్ల ఒప్పందం చేసుకున్నారని అన్నారు. 'స్టింగ్ ఆపరేషన్' వ్యవహారానికి సంబంధించి కొందరు జేడీఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్న నేపథ్యంలో కేంద్రమంత్రి నుంచి ఈ వ్యాఖ్యలు వచ్చాయి."మా కుటుంబాన్ని రాజకీయంగా అంతం చేయాలని ప్రస్తుత ముఖ్యమంత్రి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకోసం ఆయన ఎన్నో కుట్రలు చేశారు. వాటిలో రూ.600 కోట్ల సుపారీ కుదుర్చుకోవడం ఒకటి. ఇందులో ఏమాత్రం సందేహం లేదు" అని కుమారస్వామి ఆరోపించారు. దేవేగౌడ కుటుంబం అడ్డు తొలగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వస్తున్న వార్తలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు కేంద్రమంత్రి ఈ విధంగా స్పందించారు. సూత్రధారులను వదిలిపెట్టి విచారణ పేరుతో అమాయక జేడీఎస్ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం వేధిస్తోందని అన్నారు.వెంటాడే రాజకీయ 'నీలి'నీడస్టింగ్ ఆపరేషన్‌పై జేడీఎస్ కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదని, పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని కుమారస్వామి పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనానికి ఖర్గే వ్యాఖ్యలే నిదర్శనం



హైదరాబాద్: ప్రధాని మోదీపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనానికి ఖర్గే వ్యాఖ్యలే నిదర్శనమని మండిపడ్డారు." మోదీ వ్యక్తిగత జీవితం, కుటుంబాన్ని విమర్శలకు వాడుకోవడం దుర్మార్గం. ఆయన చిన్నతనంలో ఎదుర్కొన్న పేదరికాన్ని ఎగతాళి చేయడం దారుణం. మోదీ తల్లిదండ్రులను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేసి రాజకీయాల్లోకి లాగడం నీచం. ప్రజలకు చెప్పుకోవడానికి ఏమీ లేకే కాంగ్రెస్ పార్టీ అవమానకరమైన వ్యాఖ్యలు చేస్తోంది. మోదీ కుటుంబంపై దాడులను దేశ ప్రజలు ఎన్నటికీ అంగీక రించరు. దేశ ప్రజలకు ఖర్గే బేషరతుగా క్షమా పణలు చెప్పాలి" అని బండి సంజయ్ డిమాండ్ చేశారు



# ఆర్థిక వ్యవస్థలపై దాడులతోనూ యుద్ధాలు - ప్రధాని మోదీ

"నేడు యుద్ధాలు కేవలం ఆయుధాలతో మాత్రమే జరగడం లేదని అందరికీ తెలుసు. ఆర్థిక వ్యవస్థపై దాడులతో దేశాన్ని బలహీనపరచవచ్చు. ఇటీవల సైబర్ ముప్పులు విపరీతంగా పెరిగాయి. భారత్ ఆర్థికంగా బలోపేతం అవుతున్న నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు, సైబర్ ఉగ్రవాదుల నుంచి మన బ్యాంకింగ్ వ్యవస్థను రక్షించుకోవడం అంతే కీలకంగా మారింది. కాలం చెల్లిన వ్యవస్థలు, పాత పద్ధతుల్లో కొత్త సవాళ్లను ఎదుర్కోలేం. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, నైపుణ్యం కలిగిన మానవ వనరులు అవసరం. ఇక్కడే సైబర్ సెక్యూరిటీ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తోంది"

ప్రస్తుతం యుద్ధాలు సంప్రదాయ విధానాల్లోనే కాకుండా ఆర్థిక వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని కూడా జరుగుతున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అయితే, భారత బ్యాంకింగ్ రంగం ప్రపంచంలోనే అత్యంత సమర్థమంతమైనదన్నారు. ఈ క్రమంలో సైబర్ ఉగ్రవాదుల నుంచి మన బ్యాంకింగ్ వ్యవస్థలను రక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒడిశాలో రూ.169 కోట్లతో ఆర్బీఐ డేటా సెంటర్ సైబర్ సెక్యూరిటీ శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు.

**ఆరు నెలల్లో 23 మరణశిక్షలు..! జడ్జి బదిలీ**

కాంగ్రెస్ పాలనలో బ్యాంకింగ్ సదుపాయాలు కేవలం కొంతమంది ధనవంతులు, ప్రముఖులకే అందుబాటులో ఉండేవని.. వాళ్లకే రుణాలు తేలికగా లభించేవని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మహిళలతోపాటు పేదలు, మధ్యతరగతికి చెందిన వాళ్లకు ఆ సౌకర్యాలు లభించేవి కావన్నారు. 2014 తర్వాత పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, అందరికీ అందుబాటులో ఉండే విధానాలను తీసుకొచ్చామన్నారు.

# చర్చలు జరిపేందుకు ఇరాన్‌లో నాయకులేరీ?: ట్రంప్

ఇంటర్నెట్‌డెస్క్: ఇరాన్‌పై మరోసారి సైనిక చర్య చేపడతామని గత కొన్నాళ్లుగా చెప్పుకొస్తున్న డొనాల్డ్ ట్రంప్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా దాడుల్లో ఆ దేశానికి చెందిన అగ్రనాయకత్వమంతా తుడిచిపెట్టుకుపోయిందని, కనీసం చర్చలు జరపడానికి కూడా ఎవరూ దొరకడం లేదని వ్యాఖ్యానించారు. మధ్యంతర ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నిర్వహించిన ర్యాలీలో ఇరాన్‌పై విమర్శలు గుప్పించారు. " వారి దగ్గర యుద్ధ విమానాల్లేవ్.. యుద్ధ నౌకల్లేవ్.. నాయకులు లేరు. అసలు వారి దగ్గర ఏమీ లేదు. అగ్రశ్రేణి నాయకులు పోయారు. ద్వితీయ శ్రేణి నాయకులూ పోయారు. ఇక కనీసం చర్చలు జరపాలన్నా ఎవరూ దొరకడం లేదు. చర్చలు జరపడానికి ఎవరో ఒకరు కావాలి కదా. అందుకే దాడులు ఆపేశా. శాంతి ఒప్పందానికి అంగీకరించకపోతే మాత్రం ఆ దేశం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు" అని ట్రంప్ హెచ్చరించారు.

**అమెరికా సాయం ఉక్రెయిన్ ధనవంతులకే చేరుతోంది: మస్క్**

అమెరికాతో యుద్ధం మొదలైన తొలినాళ్లలోనే ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ సహా.. ప్రముఖ రాజకీయ, మిలిటరీ నేతలు మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత సుప్రీం లీడర్‌గా ఎన్నికైన మొజ్తబా ఖమేనీ కూడా తీవ్రంగా గాయపడినట్లు వార్తలు వచ్చాయి. ఆయన పేరిట ప్రకటనలు వస్తున్నా.. ఇప్పటి వరకు ఆయన బాహ్య ప్రపంచంలో కనిపించడం లేదు. తాత్కాలిక ఒప్పందం పేరిట అమెరికా, ఇరాన్‌లు దాడులు నిలిపివేసినా.. హర్మూజ్ కేంద్రంగా.. అడపాదడపా కాల్పులు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. అమెరికాలో నవంబర్ 3న మధ్యంతర ఎన్నికలు జరగనున్నాయి. ఈ లోగా ఒప్పందం కుదరకపోతే.. అమెరికా మరోసారి దాడులు చేసే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే అమెరికా ఎయిర్‌ఫోర్స్, నేవీ దళాలు పశ్చిమాసియా వైపు కదులుతుండటం గల్ఫ్ దేశాలను ఆందోళనకు గురి చేస్తోంది.

**యుద్ధం జరిగినా.. పాత ఫలితమే: ఇరాన్**

అమెరికా దుందుడుకు చర్యలను నిశితంగా గమనిస్తున్నట్లు ఇరాన్ విదేశాంగశాఖ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వెల్లడించారు. మరోసారి యుద్ధం మొదలైనా తమ దేశ వైఖరి మారబోదని ఆదివారం స్పష్టం చేశారు. "ఇటీవల కొత్త యుద్ధం గురించి చర్చ జరుగుతోంది. యుద్ధం వచ్చినా.. రాకపోయినా.. మా విధానాలు మారవు. ఇప్పటికే రెండుసార్లు యుద్ధం చేశారు. ఫలితం ఎలా ఉందో చూశారు. మరోసారి ప్రయత్నించాలనుకుంటే.. గతంలో వచ్చిన ఫలితాలే పునరావృతమవుతాయి. ఆ విషయం వాళ్లకు (అమెరికా)కు కూడా తెలుసు." అని ఓ అంతర్జాతీయ మీడియాతో అరాగ్చీ వ్యాఖ్యానించారు. హర్మూజ్‌లో గత కొన్నాళ్లుగా చోటు చేసుకుంటున్న ఘర్షణలు రవాణా స్వరూపాన్నే మార్చివేశాయని అయన అన్నారు. హర్మూజ్ నౌకా మార్గం ఇకపై మునుపటిలా ఉండబోదని, దాని నిర్వహణ తీరు కూడా మారుతుందన్నారు.

# రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి ఏటీఎం కార్డులా మారారు: కేటీఆర్



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీకి ఒక ఏటీఎంగా మారిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏటీఎం కార్డులా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో వరుస కుంభకోణాలు, అవినీతి జరుగుతున్నా రాహుల్ గాంధీ మౌనంగా ఉండటానికి కారణం.. ఇక్కడి నుంచి ఆయనకు ముడుపులు అందుతుండటమేనని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన మైనారిటీ నాయకుడు జిబ్రాన్ షరీఫ్, తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు.

రాహుల్ మౌనం వెనుక మర్మమదే

దేశమంతా తిరుగుతూ 'ఛాత్రోంకీ గూంజ్' అంటూ ఉపన్యాసాలిచ్చే రాహుల్ గాంధీకి తెలంగాణలో అడుగుపెట్టే ధైర్యం లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు 420 హామీలిచ్చి, వెయ్యి రోజులు గడుస్తున్నా వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. "రాహుల్ గాంధీ అడ్రస్ లేకుండా పోయారు. తెలంగాణలో ఏం జరుగుతుందో ఆయనకు పట్టడం లేదు. ఎందుకంటే ఆయనకు అందాల్సినవి అందుతున్నాయి. అందుకే ఇక్కడి స్కామ్‌లపై, ప్రభుత్వ వైఫల్యాలపై నోరు మెదపడం లేదు" అని కేటీఆర్ ఆరోపించారు.

ఎన్నికలకు ముందు హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో టీ స్టాల్ వద్ద కూర్చొని నిరుద్యోగ యువతకు ఉద్యోగాల గురించి భరోసా ఇచ్చిన రాహుల్ గాంధీ, ఇప్పుడు వారిని పూర్తిగా విస్మరించారని అన్నారు. మైనారిటీల కోసం ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటించి, సంక్షేమానికి రూ.4,000 కోట్లు కేటాయిస్తామన్న హామీని గాలికొదిలేశారని విమర్శించారు. ఆసరా పెన్షన్‌ను రూ.4,000కు పెంచుతామని, రైతులకు ఎకరానికి రూ.15,000 ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి, ఇప్పుడు మాట తప్పారని మండిపడ్డారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సింది పోయి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిట్లతో, అక్రమ కేసులతో బెదిరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలనలో వరుస కుంభకోణాలు వెలుగులోకి వస్తున్నాయని, ముఖ్యంగా ఆయన కుటుంబ సభ్యులకు సంబంధించిన భూ వ్యవహారాలు అనుమానాస్పదంగా ఉన్నాయని అన్నారు. "సుమారు రూ.200 కోట్ల విలువైన ఐదు ఎకరాల భూమిని కేవలం రూ.7 కోట్లకే తన తమ్ముడికి కట్టబెట్టారు. అమెరికాలో ఉంటున్న మరో సోదరుడికి సంబంధించిన రూ.1,000 కోట్ల డీల్‌పై కూడా అనేక అనుమానాలు ఉన్నాయి. వీటిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెల్లడించాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

**2028లో కేసీఆరే మళ్లీ సీఎం**

ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య మతపరమైన విభజనలు సృష్టిస్తుంటే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుందని కేటీఆర్ అన్నారు. దేశంలో ప్రధాని మోదీని ఎదుర్కొనే సత్తా కాంగ్రెస్‌కు లేదని, తెలంగాణ ప్రయోజనాలను కాపాడే ఏకైక శక్తి బీఆర్‌ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని తెలిపారు. "ఇంకో ఏడాదిన్నరలో బీఆర్‌ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం. 2028లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు. తెలంగాణను తిరిగి దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం" అని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

# టీజీ-ఐపాస్‌పై సైబర్ దాడి..
## నిలిచిపోయిన పారిశ్రామిక సేవలు




తెలంగాణ ప్రభుత్వానికి చెందిన కీలకమైన టీజీ-ఐపాస్ పోర్టల్‌పై సైబర్ దాడి జరిగింది. రాష్ట్రంలో పారిశ్రామిక అనుమతులను సులభతరం చేసే ఈ 'గవర్నమెంట్ టు బిజినెస్' (జీ2బీ) ప్లాట్‌ఫారమ్ సర్వర్‌ను హ్యాకర్లు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. డేటాబేస్‌ను ఎన్‌క్రిప్ట్ చేయడంతో పోర్టల్ సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ ఘటనపై 'తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో' (టీజీసీఎస్‌బీ) కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. అక్టోబరు 22న రాత్రి 11:36 గంటలకు ఈ సైబర్ దాడి జరిగినట్లు అధికారులు గుర్తించారు. పోర్టల్ అప్లికేషన్ పనిచేయకపోవడంతో టెక్నికల్ బృందం వెంటనే రంగంలోకి దిగింది. క్లౌడ్4సీ అనే సంస్థ సహకారంతో సర్వర్‌ను రీస్టార్ట్ చేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. లోతుగా పరిశీలించగా.. ఎస్‌క్యూఎల్ సర్వర్ ఏజెంట్ సర్వీస్ ఆగిపోయినట్లు తేలింది. పునరుద్ధరణ ప్రయత్నాలు విఫలమవడంతో ఇది సాధారణ సాంకేతిక సమస్య కాదని, హ్యాకింగ్ జరిగిందని నిర్ధారణకు వచ్చారు.

సర్వర్‌లో మెషిన్ ఐడెంటిఫయర్‌తో కూడిన ఒక రాన్‌సమ్‌నోట్ కనిపించింది. హ్యాకర్లు తమ ఈ-మెయిల్ అడ్రస్‌ను కూడా అందులో ఉంచారు. డేటాను తొలగించకుండా, డేటాబేస్‌ను ఎన్‌క్రిప్ట్ చేసి నిలిపివేయడంతో దీనిని రాన్‌సమ్‌వేర్ దాడిగా భావిస్తున్నారు. ఈ ఘటనపై పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ సంగా సురేశ్ శనివారం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన టీజీసీఎస్‌బీ అధికారులు, ఐటీ చట్టంలోని సెక్షన్ 43 (కంప్యూటర్ వ్యవస్థలకు నష్టం), సెక్షన్ 66 (సైబర్ నేరాలు) కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ప్రస్తుతం టీజీ-ఐపాస్ సేవలు అందుబాటులో లేవు. హ్యాకర్లు డేటాను కాపీ చేశారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. డేటాబేస్‌ను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి, సోమవారం నాటికి సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

# టీజీఎస్‌ఆర్టీసీ గుడ్ న్యూస్.. రూ.600కే హైదరాబాద్‌లో వారమంతా బస్సు ప్రయాణం!




హైదరాబాద్ నగరంలో బస్సుల్లో ప్రయాణించే వారికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) ఒక శుభవార్త అందించింది. ప్రయాణికుల సౌకర్యార్థం కొత్తగా అన్‌లిమిటెడ్ బస్ పాస్‌ను ప్రవేశపెట్టింది. కేవలం రూ.600 చెల్లించి ఈ పాస్‌ను పొందడం ద్వారా ఏడు రోజుల పాటు నగరంలో అపరిమితంగా ప్రయాణించవచ్చు. ఈ కొత్త పాస్ కొనుగోలు చేసిన తేదీ నుంచి వరుసగా ఏడు రోజుల పాటు చెల్లుబాటులో ఉంటుంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) పరిధిలో తిరిగే ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, మెట్రో డీలక్స్ బస్సులతో పాటు ఏసీ బస్సుల్లోనూ ఈ పాస్‌తో ప్రయాణించేందుకు అనుమతి ఉంటుందని టీజీఎస్‌ఆర్టీసీ స్పష్టం చేసింది. అయితే, శంషాబాద్ విమానాశ్రయానికి నడిచే పుష్పక్ ఎయిర్‌పోర్ట్ లైనర్ సర్వీసులకు మాత్రం ఈ పాస్ వర్తించదని అధికారులు తెలిపారు. ప్రయాణికులపై ఆర్థిక భారం తగ్గించడంతో పాటు, బస్సు ప్రయాణాన్ని మరింత సులభతరం చేయాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆర్టీసీ అధికారులు వివరించారు. ఈ కొత్త పాస్‌లు నగరంలోని అన్ని సిటీ బస్ పాస్ కౌంటర్లలో అందుబాటులో ఉంటాయని వారు పేర్కొన్నారు. తరచూ బస్సుల్లో ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థులు, ఇతర ప్రయాణికులకు ఈ పాస్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తున్నారు.

# ప్రియుడికి వీడియో కాల్ చేసి యువతి ఆత్మహత్య

**శేరిలింగంపల్లి**



ప్రియుడిని పెళ్లి చేసుకోవాలని కోరుతూ వీడియో కాల్ చేసి, అనంతరం ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. ఉత్తరప్రదేశ్‌కు చెందిన అర్చనా చౌదరి మాలిక్, చంద్రనాయక్ తండాలోని ఎస్‌ఆర్ సద్గురు రెసిడెన్సీలో నివాసం ఉంటోంది. ఉత్తరాఖండ్‌కు చెందిన భండారి విమల్‌తో ఆమెకు గత నాలుగేళ్లుగా పరిచయం ఉండగా, ఇద్దరూ సహోద్యోగులుగా పనిచేస్తున్నారు. విమల్ శనివారం రాత్రి తల్లితో కలిసి చేర్యాలలో ఓ కార్యక్రమానికి వెళ్లాడు. తెల్లవారు జామున 2.30 గంటల సమయంలో అర్చనా అతడికి వీడియో కాల్ చేసి, ఇంట్లో ఫ్యాన్‌కు చున్నీ కట్టి చూపిస్తూ పెళ్లి చేసుకోకపోతే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించింది. అనంతరం ఆమె ఫోన్ ఎత్తకపోవడంతో ఆందోళనకు గురైన విమల్ ఉదయం 5.30 గంటల సమయంలో ఆమె ఉంటున్న ఫ్లాట్‌కు చేరుకున్నాడు. తలుపు లోపలి నుంచి గడియ పెట్టి ఉండటంతో డయల్ 112కు సమాచారం ఇచ్చాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పెట్రోలింగ్ సిబ్బంది తలుపులు బలవంతంగా తెరిచి చూడగా అర్చనా ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించి, మృతదేహాన్ని ఉస్మానియా జనరల్ దవాఖా తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా విమల్‌కు ఇది వరకే పెళ్లి అవ్వగా విడాకులు తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం.

# కరువు విలయ తాండవం

**రైతుల కన్నీళ్లు ప్రభుత్వానికి కనిపించడం లేదా?**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి నిప్పులు**

**చండూరు**



రాష్ట్రంలో కరువు విలయతాండ వం చేస్తోందని, ముఖ్యంగా మునుగోడు నియోజకవర్గంలో రైతు లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని మాజీ మంత్రి, ఎమ్మె ల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి వి మర్శించారు. చండూరులో మీ డియాతో మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయి లో విరుచుకుపడ్డారు. నియోజక వర్గంలో ఎటుచూసినా ఎండిపో యిన పత్తి చేలు, వరి పొలాలే క నిపిస్తున్నాయని, రైతుల కష్టాల ను పట్టించుకునే నాథుడే కరువ య్యాడని ఆరోపించారు.

**రైతుల సమస్యలు పట్టించుకో వడం లేదని విమర్శ**

మునుగోడు ఎమ్మెల్యేకు నియోజ కవర్గ ప్రజల సమస్యలపై శ్రద్ధ లే దని జగదీష్ రెడ్డి విమర్శించారు. మంత్రి పదవుల పంచాయితీలు, కాంట్రాక్టులు, బిల్లుల వ్యవహారా లకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆ రోపించారు. మునుగోడు ప్రాం తం తీవ్ర సమస్యల్లో చిక్కుకు న్నా, ప్రజల కష్టాలను పరిష్కరిం చేందుకు తగిన చర్యలు తీసు కోవడం లేదని మండిపడ్డారు.

నల్లగొండ జిల్లాలో ఇద్దరు మంత్రు లు ఉన్నప్పటికీ అభివృద్ధి పను లు ఆశించిన స్థాయిలో జరగడం లేదని విమర్శించారు. హెలికాప్ట ర్లలో తిరగడం తప్ప ప్రజలకు ఒ రిగిందేమీ లేదని వ్యాఖ్యానించా రు.

**24 గంటల ఉచిత విద్యుత్ ఏదీ?**

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందిం చిన 24 గంటల ఉచిత విద్యుత్ ను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా అందించలేకపో తోం దని జగదీష్ రెడ్డి ఆరోపించారు. రైతులకు రోజుకు ఐదారు గంట ల విద్యుత్ కూడా సరిగా రావ డం లేదని, దీంతో మోటార్లు, స్టా ర్టర్లు కాలిపోతున్నాయని అన్నా రు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే రోజు ల తరబడి మరమ్మతులు చేయ డం లేదని విమర్శించారు.

రైతులకు అవసరమైన విద్యుత్ సరఫరాపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని డిమాండ్ చే శారు. ప్రజలు ప్రభుత్వ పనితీ రు ను గమనిస్తున్నారని, తగిన స మయంలో ప్రజలే తమ తీర్పుతో సమాధానం చెబుతారని హెచ్చ రించారు.

**మళ్లీ ఫ్లోరైడ్ సమస్య తలెత్తిం ద ని ఆరోపణ**

మునుగోడు ప్రాంతంలో మరోసా రి ఫ్లోరైడ్ సమస్య తలెత్తుతోంద ని జగదీష్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ తో ఫ్లోరైడ్ సమస్యను నియంత్రిం చి, ప్రజలకు సురక్షిత తాగునీరు అందించారని పేర్కొన్నారు. ప్రస్తు త ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల కు తాగునీరు అందించడంలో వి ఫలమవుతోందని ఆరోపించారు.

ప్రజలకు కనీస మౌలిక వసతు లు, రైతులకు నాణ్యమైన విద్యు త్, తాగునీరు అందించడంలో ప్ర భుత్వం తక్షణ చర్యలు తీసుకో వాలని ఆయన డిమాండ్ చేశా రు.

**నల్లగొండలో గ్రాడ్యుయేట్ ఎమ్మె ల్సీ ఓటు నమోదు**

నల్లగొండ:గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నల్లగొండ ప ట్టణంలో ఓటరు నమోదు ప్రక్రి య ఊపందుకుంది. శనివారం నిర్వహించిన ఓటరు నమోదు కార్యక్రమానికి పలువురు యువ కులు, విద్యావంతులు స్వచ్ఛం దంగా తరలివచ్చి తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఓటరు నమోదుకు సంబంధించిన ఫారా లను అందజేసిన యువత అనం తరం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంట కండ్ల జగదీష్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయన యువతను అభినందించి, ప్రజాస్వామ్య ప్రక్రి యలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**యువత చైతన్యంతోనే మార్పు సాధ్యం**

ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మా ట్లాడుతూ యువత చైతన్యవం తంగా ఆలోచించి, తమ ఓటు హక్కును బాధ్యతగా వినియో గించుకోవాలని అన్నారు. ఎన్ని క ల సమయంలో ఇచ్చిన హామీల ను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమ ర్శించారు. రాబోయే గ్రాడ్యుయే ట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజల ఆ కాంక్షలకు అనుగుణంగా తీర్పు ఇవ్వాలని యువతకు పిలుపుని చ్చారు. గ్రాడ్యుయేట్లు ఓటరు న మోదును పూర్తి చేసుకోవడంతో పాటు, ప్రజాస్వామ్యాన్ని బలోపే తం చేసేలా ఎన్నికల్లో భాగస్వా ములు కావాలని సూచించారు.

# డిండి ప్రాజెక్టుకు నీటి కేటాయింపు పట్ల గుత్తా హర్షణీయం

**నల్గొండ రైతాంగ చిరకాల ఆకాంక్షలకు ముందడుగు**

**డీకే అరుణ డిండి ప్రాజెక్టు రద్దు వ్యాఖ్యలు సరికాదు**

**పాలమూరు, రంగారెడ్డికి జాతీయ హోదా కోసం కృషి చేయాలి**

**నల్లగొండ**



డిండి ఎత్తిపోతల పథకానికి 0.5 టీ ఎంసీల నీటిని కేటాయిం చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీ సుకున్న నిర్ణయం హర్షణీయ మ ని తెలంగాణ శాసన మండలి చై ర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నా రు. ఈ నిర్ణయం ఉమ్మడి నల్గొం డ జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్ష లను నెరవేర్చే దిశగా కీలక ముం దడుగని పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రె డ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉ త్తమ్ కుమార్ రెడ్డికి ఆయన ప్ర త్యేక కృతజ్ఞతలు తెలిపారు. నల్గొండలోని తన క్యాంపు కార్యా లయంలో ఆదివారం నిర్వహిం చిన మీడియా సమావేశంలో గు త్తా సుఖేందర్ రెడ్డి రాష్ట్ర సాగు నీటి ప్రాజెక్టులు, కృష్ణా జలాల వి నియోగం, డిండి ఎత్తిపోతల పథ కం, పాలమూరు--రంగారెడ్డి ప్రా జెక్టులపై మాట్లాడారు.

**డిండి ప్రాజెక్టు రద్దు వ్యాఖ్యలు సమంజసం కాదు**

డిండి ప్రాజెక్టును రద్దు చేయాలం టూ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ చేసిన వ్యాఖ్యలు సరికా వని గుత్తా అభిప్రాయపడ్డారు. ప్రాంతాల మధ్య విభేదాలు సృ ష్టించడం కంటే, రెండు జిల్లాల రై తాంగానికి ప్రయోజనం చేకూర్చే లా ప్రజాప్రతినిధులు కృషి చేయా లని సూచించారు. బీజేపీ ఎంపీ గా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీ సుకొచ్చి పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా సాధించాలని కోరారు. జా తీయ హోదా లభిస్తే నిధుల సమీ కరణకు, ప్రాజెక్టు పనుల వేగవం తానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

**ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు జీవ నాధారం డిండి**

డిండి ఎత్తిపోతల పథకం కేవలం సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కా దని, దశాబ్దాలుగా ఫ్లోరైడ్ స మస్యతో ఇబ్బందులు ఎదు ర్కొం టున్న దేవరకొండ, మునుగోడు ప్రాంతాల ప్రజలకు సురక్షితమైన నీటిని అందించాలనే లక్ష్యంతో రూపొందించిన కీలక పథకమని గుత్తా వివరించారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆయా ప్రాంతాల ప్ర జల జీవన ప్రమాణాల్లో మార్పు వచ్చే అవకాశం ఉందన్నారు. నీటి వనరులను జిల్లా సరిహద్దు ల పేరుతో విభజించి వివాదాలకు తావివ్వడం సరికాదని పేర్కొన్నా రు. ఏ జిల్లా నీరు ఆ జిల్లాకే పరి మితం కావాలనే వాదనను అను సరిస్తే, అంతర్రాష్ట్ర జలాల విష యంలో తెలంగాణకే ఇబ్బందు లు ఎదురయ్యే ప్రమాదం ఉంద న్నారు. ఏఎంఆర్పీ ద్వారా హైద రాబాద్‌కు 30 టీఎంసీల నీటిని అందిస్తున్న విషయాన్ని గుర్తుచే స్తూ, రాష్ట్ర సమగ్ర ప్రయోజనా లను దృష్టిలో పెట్టుకొని నీటి విని యోగంపై నిర్ణయాలు తీసుకోవా లని సూచించారు.

# మహిళా సంఘాల నిధులు పక్కదారి..?



**మహబూబ్ నగర్**

నవాబుపేట మహిళా సమాఖ్యలో తీవ్ర గందరగోళం నెలకొంది. ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అమలు చేస్తున్న పథకాల నిధులు పక్కదారి పడుతున్నాయని, అసలైన లబ్ధిదారులకు సదుపాయాలు అందడం లేదని స్థానిక మహిళా సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్త్రీ నిధి, బ్యాంకు లింకేజీ రుణాలు, ఇతర పథకాల నిధుల వినియోగంలో అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా కొల్లూరులో కొందరు సమాఖ్య ప్రతినిధులు నిధులను సొంతానికి వాడుకుంటున్నారని లెక్కలు అడిగితే తప్పుదోవ పట్టిస్తున్నారని స్థానిక మహిళా సంఘ సభ్యులు వాపోతున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని, తక్షణమే కలెక్టర్ జోక్యం చేసుకుని నిధుల వినియోగంపై పూర్తిస్థాయి విచారణకు ఆదేశించాలని మహిళా సంఘాల వివిధ గ్రామాల కోరుతున్నారు.

# ఎల్‌నినో అంటే నీళ్లకు 'నో'.

• తద్వారా అన్ని రకాల ధరలు పెరుగుదల.

• పేద, మధ్యతరగతి ప్రజలపై తీవ్ర ప్రభావం.

• కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందస్తు చర్యలు అవసరం.

• నిత్యావసర సరుకులు ధరలు పెరగకుండా అరికట్టాలి.

• పరిస్థితులు ఎదుర్కోవడానికి పాలకులతో పాటు ప్రజలు సిద్ధంగా ఉండాలి.



"పసిఫిక్ మహాసముద్రం తూర్పు భాగం అసాధారణంగా వేడెక్కితే భారత రుతుపవనాలు బలహీనపడతాయి, దాన్నే ఎల్‌నినో అంటారు. అమెరికా సంస్థ ఎన్‌ఓఏఏ అక్టోబరు 8న చెప్పినట్టు నీనో 3.4 ప్రాంతం సగటు కన్నా 2.1 డిగ్రీలు వేడిగా ఉంది. అంతేకాదు అక్టోబరు నుంచి డిసెంబరు మధ్య 1950 తర్వాతి ఏ ఎల్‌నినోనైనా మించే అవకాశం 83 శాతం, ప్రభావం 2027 మార్చి వరకు సాగవచ్చు."

**వేగుచుక్క న్యూస్:**

బలమైన ఎల్‌నినో ఏళ్లలో వర్షం సగటున 13.9 శాతం తగ్గిందని కేర్ రేటింగ్స్ విశ్లేషణ చెబుతుండగా ఈ ఏడాది లోటు సుమారు 13 శాతం. పైగా శిఖరం ఇంకా రాలేదు. అక్టోబరు 15న నైరుతి నిష్క్రమించి ఈశాన్య రుతుపవనాలు మొదలైనా లోటు స్పష్టంగా కనిపిస్తోంది. నైరుతి సీజన్‌లో కురిసింది 759.4 మిల్లీమీటర్లు, దీర్ఘకాలిక సగటు 868.6లో 87 శాతమే (ఐఎండి) కాగా దక్షిణ ద్వీపకల్పంలో 76 శాతమే.

వాన తగ్గడంతో పంట విస్తీర్ణం తగ్గుదల. వరి విస్తీర్ణం 443.78 నుంచి 426.81 లక్షల హెక్టార్లకు పడిపోగా, మహారాష్ట్ర 358 తాలూకాల్లో 265 చోట్ల కరువు ప్రకటించింది.

**విత్తు తగ్గితే ధరలు పెరుగుతాయి:**

సెప్టెంబరులో చిల్లర ద్రవ్యోల్బణం 5.54 శాతానికి, ఆహార ద్రవ్యోల్బణం 7.74 శాతానికి చేరినట్టు గణాంక శాఖ అక్టోబరు 12న ప్రకటించింది. దీన్ని ముందే పసిగట్టిన ఆర్బిఐ అక్టోబరు 7న రెపో రేటును 5.5 శాతానికి పెంచింది. ఇది 2023 తర్వాత మొదటి పెంపు కాగా డిసెంబరులో మరో పెంపు ఉండవచ్చని ఐసీఆర్ఏ అంచనా. కేంద్రం 2026--27 ఆహారధాన్యాల లక్ష్యాన్ని 373.93 మిలియన్ టన్నులకు తగ్గించి, రబీ ప్రణాళికలను 'నీటి బడ్జెట్' ఆధారంగా వేయాలని రాష్ట్రాలను కోరింది. కానీ వాన నమ్మని రైతు బోరు వైపు చూస్తే దేశ సగటు భూగర్భజల వినియోగమే 60.5 శాతం (సిజిడబ్ల్యుబి, 2024). ఈ దెబ్బ తెలంగాణను మరింత గట్టిగా తాకింది. టిజిడిపిఎస్ ప్రకారం కురిసింది 615.5 మిల్లీమీటర్లు, సాధారణం 740.6కు 17 శాతం తక్కువ.

**ఐఎండి వర్గీకరణలో ఇది 'సాధారణమే' అయినా ప్రాజెక్టుల్లోకి చేరిన నీరు అసలు కథ చెబుతోంది:**

ఎగువన మహారాష్ట్రలో కరువు వల్ల కృష్ణాలో ఆశించిన 270 టిఎంసి లకు 80, గోదావరిలో 150కి 100 మాత్రమే వచ్చాయని ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు చెప్పారు. రాష్ట్ర జలాశయాల్లో నిల్వ గత ఏడాది 400 టిఎంసి లకు పైగా ఉండగా ఇప్పుడు 209 టిఎంసిలే. పైగా 320 మండలాల్లో తీవ్ర కరువు ఉందని ప్రాథమిక అంచనా. అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్న నీరంతా తాగునీటికేనని తేల్చి, యాసంగిలో వరిని వాయిదా వేసి తక్కువ నీటి పంటలకు మారాలని రైతులను అభ్యర్థించారు. ఖరీఫ్ వరి 4.46 లక్షల హెక్టార్లు తగ్గి, నష్టం రూ.20,000 కోట్లని జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అంచనా వేయగా 30 లక్షల పంపుసెట్లలో 15 లక్షలు ఎండిపోయాయని ముఖ్యమంత్రి చెప్పారు. దీంతో రబీ విస్తీర్ణం 1.3 కోట్ల ఎకరాల నుంచి 70 లక్షలకు పడిపోవచ్చు. ఈశాన్య రుతుపవనాల వాన సాధారణమేనన్నా (88 నుంచి 112 శాతం) పరిస్థితిని గణనీయంగా మార్చదని వాతావరణ శాఖ అధికారి శ్రావంతి చెప్పగా జూన్, జూలై వరకు వాన సూచన లేదని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

**హైదరాబాద్ పైనే తీవ్ర ప్రభావం.**

జూన్ వరకు సాగే పొడికాలపు భారం ముందుగా హైదరాబాద్‌పైనే పడుతోంది, ఎందుకంటే నగరానికి వచ్చే నీటిలో 74 శాతం కృష్ణా, గోదావరి నుంచే. అయితే ఆ నదుల్లోనే ప్రవాహం తగ్గింది. 1.3 కోట్ల జనాభాకు 735 ఎంజీడి కావాల్సి ఉండగా సరఫరా 585, లోటు 150 ఎంజిడి. సింగూరులో 29.91టిఎంసికి 3.70 టిఎంసి (12 శాతం) మిగలగా, డిసెంబరు మధ్యకల్లా అడుగంటవచ్చని అధికారులు భయపడుతున్నారు. అందుకే జలమండలి ఐఐటీ హైదరాబాద్, బిహెచ్ఇఎల్, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, బిడిఎల్ లకు సరఫరాలో 20 నుంచి 50 శాతం కోత పెట్టాలని నిర్ణయించింది. కుళాయి చాలకపోతే బోరే దిక్కు, కానీ 300 అడుగులకే దొరికిన నీరు ఇప్పుడు 800 నుంచి 1,000 అడుగుల్లోనూ లేదు. ఫలితంగా ట్యాంకర్ బుకింగ్‌లు గత అక్టోబరులో 18,806 కాగా ఈసారి 62,565కు చేరాయి. ప్రభుత్వం అదనంగా 60 ఎంజిడి, మల్లన్నసాగర్ నుంచి 20 ఎంజిడి ప్రకటించినా లోటుకు చాలదు. పైగా గోదావరి రెండో, మూడో దశలు 2027 డిసెంబరుకే. అందుకే డిమాండ్ నిర్వహణపై దృష్టి: ప్రతి మండలానికి గ్రూప్--1, గ్రూప్--2 పర్యవేక్షకులు, అపోహల నివారణకు రామకృష్ణారావు ప్రత్యేక అధికారిగా నియమితులయ్యారు. మరోవైపు జలమండలి శుద్ధి చేసిన మురుగునీటిని కిలోలీటరుకు సుమారు రూ.25కు ఇచ్చే 'గ్రీన్ వాటర్' ట్యాంకర్లను నవంబరు 1 నుంచి ప్రారంభిస్తోంది, నీటి వృథాపై పబ్‌కు జరిమానా వేసింది. కానీ ప్రైవేటు శుద్ధి కేంద్రాల నమోదు గడువు నేటితో ముగియగా, సుమారు 600లో 61 మాత్రమే నమోదయ్యాయని నివేదికలు చెబుతున్నాయి. ఇంత చేస్తున్నా వ్యవస్థ సిద్ధమేనా? రాజ్యాంగంలో నీరు రాష్ట్ర జాబితా 17వ ఎంట్రీలో ఉండటంతో సరఫరా బాధ్యత రాష్ట్రానిదే. అయితే కృష్ణా, గోదావరి అంతర్రాష్ట్ర నదులు కావడంతో కేంద్ర జాబితా 56వ ఎంట్రీ, అధికరణ 262 వర్తిస్తాయి, ఎగువ వాన తెలంగాణ చేతిలో లేదు. కరువు విపత్తు నిర్వహణ చట్టం పరిధిలోని విపత్తేనని, దాని ప్రకటన అధికరణ 21తో ముడిపడిందని సుప్రీంకోర్టు స్వరాజ్ అభియాన్ (2016)లో చెప్పింది. ఇక ప్రకటన రాష్ట్రాలదే, సాయం ఎస్డిఆర్ఎఫ్, ఆపై ఎన్డిఆర్ఎఫ్. అందుకే సెప్టెంబరు 18న అసెంబ్లీ రూ.20,000 కోట్ల ప్యాకేజీ, ఎన్డిఆర్ఎఫ్ సాయం కోరుతూ తీర్మానించింది. అయినా కేంద్రం స్పందన కోసం ఎదురుచూపులు కొనసాగుతున్నాయి. జాతీయ జల విధానం 2012 తాగునీరు, పారిశుద్ధ్యానికి ముందస్తు ప్రాధాన్యమిచ్చి, ఆపై ఆహార భద్రత, జీవనాధార సేద్యానికి అధిక ప్రాధాన్యమివ్వగా, తెలంగాణ మొదటి మెట్టుకే నీరు చాలక రెండోదాన్ని వదులుకుంది.

**హెచ్చరికలు కొత్తవి కావు:**

మిహిర్ షా కమిటీ (2016) జాతీయ జల కమిషన్, జలభృతాల మ్యాపింగ్, మురుగునీటి పునర్వినియోగం సూచించగా కదలికే లేదని సభ్యుడు హిమాన్షు కులకర్ణి 2018లో చెప్పారు. అలాగే నీతి ఆయోగ్ సూచీ (2018) 60 కోట్ల మంది తీవ్ర నీటి ఒత్తిడిలో ఉన్నారని హెచ్చరించింది. కాబట్టి డిసెంబరులోగా నగరానికి నెలవారీ నీటి బడ్జెట్, శుద్ధి చేసిన మురుగునీటి వాడకం తప్పనిసరి, ట్యాంకర్ ధరల నియంత్రణ అవసరం, ఎందుకంటే సంక్షోభం పేదల ఇంటి బడ్జెట్‌ను ముందుగా కుదిపేస్తుంది. ఆ తర్వాత మార్చి నాటికి రబీలో తక్కువ నీటి పంటలకు మద్దతు ధర, వేసవి విద్యుత్ డిమాండ్‌కు ముందస్తు ఏర్పాట్లు అవసరం. జూన్ వరకు ఉపాధి హామీతో చెరువులు, ఇంకుడు గుంతలు తప్పనిసరి.

> "నీరు లేనిదే లోకం లేదని, వాన లేనిదే ధర్మమూ నిలవదని తిరుక్కురళ్ చెబుతుంది. అలాగే కరువు ప్రకృతి తెస్తుందేమో కానీ దాన్ని ఆకలిగా మార్చేది ప్రజల హక్కుల వైఫల్యమేనని అమర్త్య సేన్ చూపారు. ఎల్‌నినోను ఆపడం మన చేతిలో లేదు, నీటిని ఒడిసిపట్టడం మన చేతిలోనే ఉంది. కనుక అప్రమత్తత ఇప్పుడే మొదలవాలి."



✍✍ మంచాల కిరణ్ కుమార్ (పీహెచ్డీ),
రీసెర్చ్ స్కాలర్,
డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్,
ఉస్మానియా యూనివర్సిటీ.

# సామాన్యుల విజయగాథలకు.. "మన్ కీ బాత్" జాతీయ వేదిక.

## - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ.




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**

సామాన్యుల విజయ గాథలకు జాతీయవేదికగా "మన్ కీ బాత్" నిలుస్తుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. ఆదివారం దేశ ప్రధాని నరేంద్రమోదీ'మన్ కీ బాత్' 139వ ఎపిసోడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశ ప్రజలకు కృషి, సేవా స్ఫూర్తి, ఆవిష్కరణలు, దేశీయ ప్రతిభను దేశవ్యాప్తంగా పరిచయం చేయడం కార్యక్రమ ప్రత్యేకత అని తెలిపారు. 12 సంవత్సరాలుగా నిరంతరాయంగా కొనసాగుతున్న మన్ కీ బాత్ ప్రజలకు, ప్రధానమంత్రికి మధ్య ఒక ఆత్మీయ వారధిగా నిలిచిందన్నారు. ఈ ఎపిసోడ్ లో పంజాబ్‌లోని మాల్వా ప్రాంతంలో సహజ పత్తి సాగును ప్రోత్సహిస్తున్న 'నవ్-త్రింజన్' కార్యక్రమాన్ని ప్రధాని ప్రశంసించడం విశేషమని పేర్కొన్నారు. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను పునరుద్ధరించడంతో పాటు, చేనేత నైపుణ్యాలను భావితరాలకు అందించడం, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాలు ఆత్మనిర్భర్ భారత్ స్ఫూర్తిని ప్రతిబింబిస్తున్నాయని వివరించారు.

అలాగే ఉత్తరాఖండ్‌లోని హేవల్ నదిని పునరుజ్జీవింపజేయడానికి స్థానిక ప్రజలు, అధికారులు కలిసి చేపట్టిన వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, మొక్కల పెంపకం కార్యక్రమాలను ప్రధాని ప్రస్తావించడం పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో తెలియజేస్తోందన్నారు.

రాబోయే దీపావళి పండుగ సందర్భంగా స్థానిక కళాకారులు, చేతివృత్తుల వారు, చిన్న వ్యాపారులు తయారు చేసిన స్వదేశీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ప్రధాని ఇచ్చిన పిలుపు ప్రతి భారతీయుడు ఆచరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

'మన్ కీ బాత్' కేవలం కార్యక్రమం మాత్రమే కాదని, దేశంలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతిభను గుర్తించి, సమాజానికి సేవ చేస్తున్న వ్యక్తులను కోట్లాది మందికి పరిచయం చేసే గొప్ప వేదిక అని కొనియాడారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఎర్రం సుధీర్, నాయకులు పవన్ ముందడ, మారావార్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సేవా దృక్పథంతో మెలగాలి.

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ...**

**శ్రీ ధన్పాల్ లక్ష్మీబాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదానం.**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్:**



ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకు వెళ్లాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. శ్రీ ధన్పాల్ లక్ష్మీబాయి విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కిసాన్ ఫ్యాషన్ మాల్ లో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్, ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతూ... సేవా కార్యక్రమాలు చేయడంలో తాను ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంతమేర సేవా కార్యక్రమాలకు ఖర్చు చేయాలన్నారు. పేదలను ఆదుకొని అండగా నిలవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. యువత వారాంతంలో హంగు ఆర్భాటాలకు పోకుండా తోచిన విధంగా సేవ చేయాలని పిలుపునిచ్చారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో పేరు ప్రతిష్ఠల తో పాటు నలుగురికి సాయం చేశామన్న తృప్తి కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ధన్ పాల్ ప్రణయ్ కుమార్, డాక్టర్ వినయ్ కుమార్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భారత్‌లో పెట్టుబడులకు అవకాశాలు పుష్కలం



దిల్లీ: భారత్‌లో ప్రతి రంగంలో పెట్టుబడులకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. వాటిని అందిపుచ్చుకునేందుకు ప్రవాస భారతీయులు తరలిరావాలని కోరారు. ఆదివారం ఆస్ట్రేలియాలో నిర్వహించిన 'దసరా మిలన్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. హాజరైన భారతీయులు, ఆస్ట్రేలియా పౌరులనుద్దేశించి ప్రసంగించారు. "భారత్‌లో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మీరు ఆస్ట్రేలియాలో వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. మీరంతా భారత్ గురించి ఆలోచించాలి. దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. ఇక్కడ స్థిరపడిన మీరంతా ఆస్ట్రేలియా ఆర్థిక రంగానికి వెన్నెముక. భారత్‌లోని విద్య, వైద్య సదుపాయాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందుతున్నాయి. మీ స్నేహితులతో మన దేశ విజయ గాథలను, సాంకేతికతను, ఆవిష్కరణలను వివరించండి. భారత్.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారిని ఎప్పుడూ వ్యతిరేకిస్తుంది. ఈ విషయంలో మనపై ఎవరు ఎలాంటి నిందలు వేసినా, వాటిని ఎండగట్టాలి. ఒకప్పుడు దేశంలో ఐఎస్ఐ ప్రభావం ఉండేది. మోదీ ప్రధాని అయ్యాక ఆ పరిస్థితి మారింది. మీరంతా మన యోగాను, వారసత్వ సంపద గొప్పతనాన్ని, మన సంప్రదాయాలను విదేశీయులకు తెలియజేయండి. మీ ఆస్ట్రేలియన్ స్నేహితులను భారత్‌కు తీసుకొచ్చి మన ప్రాచీన కట్టడాలను, ఆధ్యాత్మిక క్షేత్రాలను చూపించండి' అని కిషన్‌రెడ్డి ఆస్ట్రేలియాలో స్థిరపడిన తెలుగు ప్రజలకు పిలుపునిచ్చారు.

వేగుచుక్క







# కరీంనగర్ మట్టిలో 'శనార్తి' సందడి..

## మొదలైన సినిమా షూటింగ్!

కరీంనగర్, అక్టోబర్ 24 : టాలీవుడ్‌లో పక్కా లోకల్, రా అండ్ రస్టిక్ కథలతో తనదైన ముద్ర వేసిన ప్రముఖ దర్శకుడు, నిర్మాత సంపత్ నంది మరో అదిరిపోయే ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. సోషల్ మీడియాలో విపరీతమైన ఫాలోయింగ్ ఉన్న 'రాజ్ వెడ్స్ రాంబాయ్' ఫేమ్ అఖిల్ రాజ్, 'ఫోక్ క్వీన్' నాగదుర్గలను హీరోహీరోయిన్లుగా పరిచయం చేస్తూ తెరకెక్కిస్తున్న సరికొత్త చిత్రం 'శనార్తి' రెగ్యులర్ షూటింగ్ కరీంనగర్ జిల్లాలో గ్రాండ్‌గా ప్రారంభమైంది. ఆదిత్య మూవీస్ సమర్పణలో సంపత్ నంది టీమ్ వర్క్స్, శ్రీ ధనలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్లపై కే.వి. శ్రీధర్ రెడ్డి, సంపత్ నంది సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కరీంనగర్ జిల్లా వెలిచాలలో డైరెక్టర్ సంపత్ నంది, ప్రొడ్యూసర్ శ్రీధర్ రెడ్డి సమక్షంలో ఈ సినిమా పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న గణేష్ రాజ్ ఉప్పునూటి స్వస్థలం కరీంనగర్ జిల్లాలోని గట్టు బూత్కూర్ కావడం విశేషం. ఒక యువ దర్శకుడు తన తొలి సినిమాను సొంత ఊరి వాతావరణంలోనే సుమారు నెల రోజుల పాటు చిత్రీకరిస్తున్నారు. తెలంగాణ సంప్రదాయాలు, మట్టి వాసనలను వెండితెరపైకి తీసుకురాబోతున్న ఈ చిత్రానికి సురేష్ బొబ్బిలి సంగీతం అందిస్తుండగా, విశ్వనాథ్ రెడ్డి సినిమాటోగ్రఫీ, బేబీ సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్షన్‌గా వ్యవహరిస్తున్నారు. మై విలేజ్ షో రాజు, మురళీధర్ గౌడ్, సునందిని, సుంకర లక్ష్మి, రమేష్ నకిరికంటి, వైవా రెడ్డి, అంజి బాబు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



## టాలీవుడ్‌లోకి 'సైయారా'

# బ్యూటీ ఎంట్రీ?

హైదరాబాద్, అక్టోబర్ 24 : మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న క్రేజీ ప్రాజెక్ట్ 'ఆర్సీ17'పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సినిమా ఇంకా అధికారికంగా ప్రారంభం కాకముందే సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇప్పటికే సంగీత దర్శకుడిగా అనిరుద్ ఖరారవ్వగా, తాజాగా హీరోయిన్ ఎంపిక అంశం చర్చనీయాంశంగా మారింది. చరణ్‌కు జోడీగా బాలీవుడ్ భామను తీసుకోవాలని భావిస్తున్న సుకుమార్.. ఈ క్రమంలో తాజాగా 'సైయారా' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న యువ హీరోయిన్ అనీత్ పడ్డా పేరు పరిశీలనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. బాలీవుడ్‌లో 'సైయారా' చిత్రంతో భారీ విజయాన్ని అందుకున్న అనీత్ పడ్డా.. ఇటీవల హైదరాబాద్‌లో ప్రత్యక్షం కావడంతో ఈ ఊహాగానాలు మరింత ఊపందుకున్నాయి. ఆమె ఈ ప్రాజెక్ట్ కోసమే నగరానికి వచ్చారంటూ అభిమానులు చర్చించుకుంటున్నారు. గతంలో కియారా అద్వానీ, సారా అర్జున్ పేర్లు వినిపించగా, ఇప్పుడు అనీత్ పేరు తెరపైకి వచ్చింది. ఇదిలాఉంటే, 'ఆర్సీ17' సినిమా పూజా కార్యక్రమాలను అక్టోబర్ 26 లేదా 27 తేదీల్లో నిర్వహించనున్నట్లు నిర్మాత మైత్రి రవి ఇటీవల వెల్లడించిన నేపథ్యంలో.. చిత్రంలో నటించే హీరోయిన్పై త్వరలోనే అధికారిక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



# ఎయిర్‌పోర్ట్‌లో చుట్టుముట్టి తాకారు

## నటి అనుపమ పరమేశ్వరన్ ఆవేదన!

హైదరాబాద్, అక్టోబర్ 24:

ప్రముఖ నటి అనుపమ పరమేశ్వరన్ తనకు ఎయిర్‌పోర్ట్‌లో ఎదురైన ఓ చేదు అనుభవాన్ని తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పంచుకున్నారు. కొందరు వ్యక్తులు తనను చుట్టుముట్టి, అనుమతి లేకుండా ఫొటోలు తీయడమే కాకుండా అసభ్యంగా తాకారంటూ ఆమె తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన తనను మానసికంగా ఎంతో ఇబ్బంది పెట్టిందని తెలిపారు. ఇటీవల ఓ ఎయిర్‌పోర్ట్‌లో లగేజీ కోసం ఒంటరిగా వేచి చూస్తున్న సమయంలో ఈ సంఘటన జరిగిందని అనుపమ వివరించారు. క్షణాల్లో జనం తనను చుట్టుముట్టి హద్దులు మీరారని, ఆ సమయంలో ఏం చేయాలో పాలుపోలేదని పేర్కొన్నారు. అభిమానులతో ఫొటోలు దిగడానికి ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ కొందరు ప్రవర్తించే తీరు తీవ్ర ఆందోళన కలిగిస్తోందని స్పష్టం చేశారు. సమాజంలో సాధారణ మహిళలు కూడా నిత్యం ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి ధైర్యాన్ని మెచ్చుకోవాలని అనుపమ అభిప్రాయపడ్డారు.

# దీపికా పదుకొణే.. బ్యాక్ టు షూట్!



ముంబై, అక్టోబర్ 24: బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణే మరోసారి కెమెరా ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. రెండోసారి తల్లి అయిన తర్వాత కొంతకాలం సినిమాలకు దూరంగా ఉన్న ఈ స్టార్ బ్యూటీ.. ఇప్పుడు తన పెండింగ్ షూటింగ్స్‌ను పూర్తి చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. షారుఖ్ ఖాన్ నటిస్తున్న 'కింగ్', అల్లు అర్జున్ నటిస్తున్న 'రాకా' సినిమాల్లో తనకు సంబంధించిన సన్నివేశాలను ఆమె పూర్తి చేయనున్నారు. ప్రెగ్నెన్సీ సమయంలోనూ షూటింగ్స్‌లో పాల్గొన్న దీపికా.. డెలివరీ సమయం దగ్గరపడటంతో కొంతకాలం విరామం తీసుకున్నారు. ఇటీవల మరో పాపకు జన్మనిచ్చిన ఆమె, ప్రస్తుతం మాతృత్వాన్ని ఆస్వాదిస్తూనే మళ్లీ సినిమాలపై దృష్టి పెట్టారు. అక్టోబర్ 26 నుంచి షారుఖ్ ఖాన్ 'కింగ్' సినిమా షూటింగ్‌లో దీపిక పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్‌లో భాగంగా ముంబైలో ఓ పాటను చిత్రీకరించనుండగా, ప్రముఖ కొరియోగ్రాఫర్ వైభవి మర్చంట్ ఈ సాంగ్‌కు కొరియోగ్రఫీ చేయనున్నారు. మొదట ఈ పాటను దక్షిణాఫ్రికాలో తీయాలని భావించినప్పటికీ, దీపికా కాల్షీట్స్‌ను దృష్టిలో పెట్టుకుని లొకేషన్‌ను ముంబైకి మార్చినట్లు సమాచారం. 'కింగ్' పూర్తయ్యాక 'రాకా' సెట్స్‌లోకి ఆమె అడుగుపెట్టనున్నారు.